# ముంపు గ్రామాల రైతులకు అండగా ఉంటా

- రాయల చెరువును పరిశీలించి..ముంపు గ్రామాల రైతులకు అండగా ఉంటా ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని మండల అధికారులు , నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి రాయల చెరువు ను పరిశీలించారు చెరువు లోకి నీరు వస్తున్న విధానాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు రాయలచెరువు ముంపు భూముల మ్యాప్ ను అధికారులతో కలిసి పరిశీలించారు ఈ నేపథ్యంలో చిట్టతూరు కాలేపల్లి పంచాయతీలోని రైతులు తమ గోడును ఎమ్మెల్యే ముందు విన్నవించుకున్నారు పలువురు రైతులు ముంపు గ్రామాల పంటలు మునిగిపోయి నష్టాల్లో ఉన్నామని వాపోయారు పశువులకు గడ్డి కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో ఎమ్మెల్యే స్పందించి ప్రతి రైతుకు ప్రతి సెంటు భూమికి నష్టపరిహారాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా పశుగ్రాసాన్ని వెంటనే అందిస్తామని వెంటనే వ్యవసాయ అధికారిని పశు సంవర్ధక అధికారులకు రైతులకు పశుగ్రాసం కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందనిఆదేశించారు ఈ నేపథ్యంలో రాయలచెరువు కట్టపై నుంచి అనుపల్లి వరకు రోడ్డు నిర్మాణం పనులను త్వరలో చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో రాయల చెరువు అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కుప్పా త్యాగరాజులు , మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి , చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి చిన్నబాబు, నాయకులు జెడి జగన్,రావిళ్ళ గిరిబాబు ,ఆరి లీలా మోహన్,కొట్టే నరసింహారెడ్డి, పసుపులేటి విజయ కుమార్,కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, ఆడి రాజారెడ్డి, డి హరిప్రసాద్, సి వి ప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, కొడవటిగంటి జగదీష్, సుకుమార్ నాయుడు, రేకలచేను మోహన్ రెడ్డి, ధనుంజయ రాయలు,మల్లి రెడ్డి, సాయి ప్రతాప్ రెడ్డి,రాజేష్ రెడ్డి, చెరుకూరి రవి, వెంకట కృష్ణారెడ్డి, పి శివశంకర్ రెడ్డి,తాసిల్దార్ మధుసూదన్ రావు,ఇరిగేషన్ ఎత్తి రాజులు, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి మమత, ఏపీఎం గురుమూర్తి, ఏపీవో సుజాత, ఆర్ అండ్ బి ఏ ఈ ధనలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎఇ పవన్ రాజు,సెక్రటరీ శ్రీలేఖ, ఎస్సై భక్తవత్సలం వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు

# డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే భూమన విచారణ

**తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ధ్వజం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆంధ్రప్రదేశ్‌లో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని, అందులో భాగంగానే తమ పార్టీ సీనియర్ నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని పోలీసులకు విచారణకు పిలిచారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి విమర్శించారు. టీటీడీకి సంబంధించిన గోశాల గోవులు పెద్ద సంఖ్యలో మరణించడంపై వివరాలు బయట పెట్టారనే కారణంతో ఇవాళ భూమనను ఎస్వీ యూనివర్సిటీ పోలీసులు విచారణకు పిలిచారు.పోలీసుల విచారణకు వెళ్లిన భూమన వెంట, తిరుపతి ఎంపీ గురుమూర్తి కూడా నడిచారు. ఎస్వీ యూనివర్సిటీ వద్ద మీడియాతో డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. టీటీడీలో గోమాతల మరణాలపై భూమన ఆధారాలతో సహా బయటపెట్టారని ఆయన గుర్తు చేశారు. తప్పుల్ని సరిదిద్దుకోడానికి, వాస్తవాల్ని బయటపెట్టిన భూమనను విచారణ పేరుతో వేధించడం సబబు కాదని ఆయన తప్పు పట్టారు.అసలే గోవులే మరణించలేదని సీఎం చంద్రబాబు, అందుకు విరుద్ధంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో వేర్వేరు సంఖ్యలు చెప్పారన్నారు. గోవుల మరణాలపై పాలకుల్లోనే స్పష్టత లేదని ఆయన గుర్తు చేశారు. విచారణ పేరుతో గంటల తరబడి విచారించడం తగదని గురుమూర్తి మండిపడ్డారు. రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణ, అలాగే నకిలీ మద్యం తయారీ తదితర అంశాలపై తీవ్ర ప్రజావ్యతిరేకత కనిపిస్తోందన్నారు. ఇలాంటి వాటి నుంచి ప్రజల్ని పక్కదారి పట్టించే డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే భూమనను విచారణకు పిలిచారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన పద్ధతుల్ని మానుకుని, హామీల అమలుకు ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



- ఎస్వీ యూనివర్శిటీ ముందు సంతకాల సేకరణ ప్రారంభం
- ఒకే రోజు వెయ్యి మంది సంతకం పెట్టి నిరసనకు మద్దతు
- సంతకాలు సేకరించిన చంద్రగిరి నియోజకవర్గ విద్యార్థి విభాగం నేతలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రయివేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ అట్టహాసంగా ప్రారంభమైంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టగా ఒకే రోజు వెయ్యి మంది తమ సంతకం పెట్టి మద్దతు తెలిపారు. ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న సంతకాల సేకరణకు ప్రజల నుంచి స్పందన లభిస్తుండటంతో పార్టీ నేతలు మరింత ఉత్సాహంగా ఆ కార్యక్రమాన్ని జనం మధ్యకు తీసుకువెళుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణకు పార్టీ నేతలు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్న తరుణంలో చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన విద్యార్థి విభాగం నేతలు ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద చేపట్టిన సంతకాల సేకరణకు పెద్ద ఎత్తున స్పందన లభించింది. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆద్వర్యంలో చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థి విభాగం నేతలు వర్శిటీ వద్దకు చేరుకుని కూటమి ప్రభుత్వం వైద్యవిద్య, ప్రభుత్వ ఆసుపత్రిలను ప్రయివేటు పరం చేయాలని చేడటాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేఖిస్తూ చేపడుతున్న చేపట్టే కోటి సంతకాల సేకరణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ప్రజలతో పాటు వర్శిటీ విద్యార్థులు, విద్యావంతులు, మేధావులు సైతం తమ మద్దతును తెలిపుతూ సంతకాలు చేశారు. గురువారం ఉదయం 9గంటల నుంచి ప్రారంభమైన సంతకాల సేకరణ మధ్యాహ్నం 1గంటల వరకు జరిగింది. ఆ సమయంలో సుమారు వెయ్యి మంది స్వచ్ఛందంగా సంతకాలు పెట్టి తమ మద్దతు తెలియపరచడం చూస్తుంటే ప్రయివేటీకరణకు ఎంత మంది వ్యతిరేకంగా వున్నారన్న విషయం అర్థమవుతోంది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ కుమార్, విద్యార్థి విభాగం మండలాల అధ్యక్షులు నక్క హరినాథ్, శేష రెడ్డి, వెంకటరమణ నాయక్, వర్శిటీ విద్యార్థి నేతలు ముని, హరినాయక్ ,లిఖిత్ ,సతీష్, మహేష్, నవీన్, నీరజ్ రెడ్డి, సాయితదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అకాడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులప్రతిభ

- 10 గోల్డ్, 16 సిల్వర్, 13 బ్రౌంజ్ పథకాలు అందుకున్న విద్యార్థులు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** న్యూఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి ఇంటర్ , స్కూల్ పోటీలలో జగిత్యాల పట్టణానికి చెందిన అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. అకాడమిక్స్, కల్చరల్, స్పోర్ట్స్ లోని వివిధ విభాగాలలో విద్యార్థులు పతకాలు సాధించారు. చెస్ లో 2 , తైక్వాండో లో 2 , మ్యూజిక్ లో 6 మరియు ఇంగ్లీష్ ఎక్స్ప్లోర్ విభాగంలో 1 గోల్డ్ మెడల్ మొత్తంగా 10 గోల్డ్ మెడల్స్, 16 సిల్వర్ మెడల్స్ మరియు 13 బ్రోన్జ్ మెడల్స్ సాధించారు. వివిధ రాష్ట్రాల నుండి 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ఈవెంట్ లో జగిత్యాల అకాడమీక్ హైట్స్ పాఠశాలకు చెందిన 54 మంది విద్యార్థిని విద్యార్థులు చెస్, మ్యూజిక్, అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్, సైన్స్ క్విజ్, జి కే., స్పెల్లింగ్ , లాంగ్వేజ్ స్కిల్స్, ఫైన్ ఆర్ట్స్, డాన్స్ వంటి విభాగాలలో పాల్గొన్నారు. 54 మందివిద్యార్థులు పోటీలో పాల్గొనగ 39 మంది విద్యార్థులు పతకాలు సాధించి జగిత్యాల పేరును జాతీయ స్థాయిలో ఘనంగా చాటిచెప్పారు.విజేతలకు ఒలింపిక్స్ పతక విజేత, పద్మశ్రీ బజరంగ్ పూనియా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం వెల్మ జీవన్ రెడ్డి , వెల్మ నవీన్ రెడ్డి , గడ్డం రాణి, వెల్మ సమత, ఉపాధ్యాయ బృందం,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, యూత్ కాంగ్రెస్ జగిత్యాల టౌన్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి.

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ కమిషనర్ ఎన్. మౌర్య.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి లోని గరుడవారధిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, డివైడర్ల మధ్య మొక్కల నాటి పచ్చదనం పెంచి చక్కగా నిర్వహణ చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య స్మార్ట్ సిటీ అధికారులు, ఆఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులతో మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గరుడ వారధి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, తదితర ప్రాజెక్ట పురోగతిని ఆయా సంస్థల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి రోడ్ల నిర్వహణ బాగా ఉండాలని, అలాగే ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గరుడవారధి కింద డివైడర్ల మధ్య, కూడళ్లలో పచ్చదనం పెంచేలా మొక్కలు నాటాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాల పనులు డిసెంబర్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, స్మార్ట్ సిటీ జి. ఎం. చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డిసిపీ ఖాన్, డి.ఈ.లు రాజు, శిల్ప, ఏసీపీ లు మూర్తి, మధు,ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఎస్సై జి నరేందర్ రెడ్డి**



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక విజ్ఞాన్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలు నేరాలు శిక్షలు పోలీస్ స్టేషన్లో నిర్వహణ ఆయుధాలు వినియోగం కలిగించారు.పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరాలు చేయడానికి జంకుతారని అన్నారు. చట్టాలు ఏ విధంగా ఉపయ వినియోగించుకోవాలో అవగాహన కలిగి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా శ్రీ మాతమ్మ ఆలయ కుంభాభిషేకం

**ఉభయదారులుగా పారిశ్రామిక వేత్త కాకర్ల లంభోధర నాయుడు**



**నేటి సాక్షిరామచంద్రాపురం :** మండలంలోని కమ్మ కండ్రిగ ఆది ఆంధ్ర వాడలో గురువారం శ్రీ మాతమ్మ ఆలయ మహా కుంభాభిషేకం వైభవోపేతంగా జరిగింది మంగళవారం గణపతి హెూమం, వాస్తు హెూమంతో ప్రారంభమైంది బుధవారం వివిధ రకాల పూజలు, హెూమాలు నిర్వహించారు గురువారం వేకువజామున 3 గంటలకు మాతమ్మ విగ్రహ ప్రతిష్ట వేదపండితులు వేదమంత్రోచ్చారణలు నడుమ వేడుకగా జరిగింది అనంతరం వివిధ పూజలు నిర్వహించి 10-30 గంటలకు పూర్ణాహుతి తో ముగించారు సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తులను మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కాకర్ల లంభోధర నాయుడు, కమ్మ కండ్రిగ సర్పంచ్ కాకార్ల కావ్య, ఉపసర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు దంపతులు పాల్గొన్నారు

# జన్మదిన వేడుకలకు దూరంగా కొటాల చంద్రశేఖర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** "నేడు నా జన్మదినం. అయితే మన నాయకుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కుటిల రాజకీయాలతోఅక్రమ లిక్కర్ కేసులో జైలులో ఉన్నందున నేడు (24) తేదీన ఆ భగవంతుని ఆశీస్సులతో బెయిల్ పై కోర్టు తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో, నా జన్మదిన వేడుకలను జరుపుకోకుండా ఉండాలని నిర్ణయించుకున్నాను.ప్రతి సంవత్సరం చంద్రగిరి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నా జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతుంటారు. అయితే, రేపు నేను విజయవాడ ఏసీబీ కోర్టు వద్ద ఉండబోతున్న సందర్భంగా నన్ను ప్రత్యక్షంగా కలిసేందుకు లేదా శుభాకాంక్షలు తెలిపేందుకు రావద్దని నా బంధుమిత్రులకు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులకు మనవి చేస్తున్నాను. మన నాయకుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారికి బెయిల్ మంజూరు అయిన రోజే నాకు నిజమైన జన్మదినోత్సవం అవుతుంది." మీ కొటాల చంద్రశేఖర్ రెడ్డిచంద్రగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

# కాబోయే పెళ్లి కుమార్తెకు తాళిబొట్టు మెట్లు వితరణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 23 :**నూతనంగా వివాహం చేసుకోబోయే పెళ్లి కుమార్తెకు తాళిబొట్టు మెట్లు విరాళంగా అందించారు మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారంకు చెందిన చంద్ర కుమార్తె నూతన వధువు శ్రావణి కి దాత ఆనందాచార్యులు ఆయన సతీమణి చాముండేశ్వరిలు అందించారు ఈ మేరకు పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ చేతుల మీదుగా నూతన వధువుకు రూ 15 వేలు విలువచేసే కళ్యాణ హోలీవుడ్ కాళీ మెట్లు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు

# పరారీలో ఉన్న నిందితుడు ఆరెస్టు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 23 :** మండలం లోని ఎక్సైజ్ కేసులో నాటు సారా కాచి అమ్ముతుండగా పట్టుకోవడానికి ప్రయత్నించగా పరారీ లో నిందితుడు రాబడిన ముందస్తు సమాచారం మేరకు దుర్గసముద్రం బస్టాండ్ వద్ద కాపు కాచి క్రైం నెంబర్ 40/2025 లో రెండవ నిఃదితుడైన శివకుమార్ ను ట్రైనీ ఎస్సై మణికంతేశ్వర రెడ్డి సిబ్బంది తో పట్టుకోవడం జరిగినది. నిందితున్ని కోర్టులో హాజరు పరచగా రిమాండుకు ఆదేశించడమైనదని, ఎస్సై నాగేశ్వరావు తెలిపారు.

# ట్రాఫిక్ ఇంచార్జ్ ఎస్సైగా కృష్ణ చైతన్య



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 23 :** నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు నారాయణపేట టౌన్ ట్రాఫిక్ ఇంచార్జిగా రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ చైతన్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా కేంద్రంలో వాహన రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ఈ నియామకం చేపట్టినట్లు ఎస్పీ గారు తెలిపారు. టౌన్ లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్ఐ కి సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలులో ఉండేలా, ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని ట్రాఫిక్ ఎస్సైకి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ం "జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని మరియు ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పోలీసులు కృషి చేయాలి" అని అందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ తెలిపారు.

# స్విమ్స్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **స్విమ్స్ డైరెక్టర్ కు కార్మికులు సామూహిక వినతి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి లోని స్విమ్స్ కార్మికుల సమస్యలు గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నది. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని పలుదపాలు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదు. నేడు స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి. స్విమ్స్ డైరెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె వేణుగోపాల్, నగర సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పి. బుజ్జి, ఎన్ మాధవ్, ఆనంద్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రిలో 800 మంది కార్మికుల సమస్యలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుంటే యాజమాన్యం పరిష్కరించకుండా చోద్యం చూస్తుందని విమర్శించారు. గత జూన్ నెలలో కార్మికులు అధికారులకు సమస్యలు చెప్పి చెప్పి విసిగిపోయి సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మె చేయడం జరిగింది. సమస్యల పరిష్కరించాల్సిన స్విమ్స్ యాజమాన్యం టీటీడీ యాజమాన్యం సమస్యను పరిష్కరించకుండా మరింత జఠిలం చేశారన్నారు. ఎస్మా ప్రయోగిస్తాం సమ్మెలో ఉన్న కార్మికులు విధుల్లోకి చేరకుంటే విధుల నుంచి బహిష్కరిస్తామని బెదిరింపులకు పూనుకున్నారు. అయితే బెదిరింపులు లెక్కచేయని కార్మికులు ఎమర్జెన్సీ మినహా మిగిలిన వార్డులన్నీ విధులు బహిష్కరించి బైఠాయించడం జరిగిందని అన్నారు. ఈ పోరాటం నగరం అంతా చర్చినియంసమైంది, ఏమైపోతుందో అన్న ఆందోళనలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఏ ఎస్ పి జోక్యం చేసుకొని టీటీడీ స్విమ్స్ యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడు మాసాల గడువు కావాలని ఈ మూడు మాసాలలో శానిటేషన్ పేరు తొలగించి కార్మికులకు జీతాలు పెంచుతామని సమ్మె కాలంలో కార్మికులు పెట్టిన అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన గడువు మూడు మాసాలు దాటిపోయి మూడు వారాలు పూర్తయింది. అయినా అధికారులు ఎంతవరకు సమస్యను ముందుకు తీసుకుపోయి పరిష్కరించకుండా ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికైనా సమస్య పరిష్కారం కావాలని కార్మికులందరూ పెద్ద ఎత్తున సామూహిక వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అధికారులు ఇచ్చిన హామీలు నిద్రమత్తులో మరిచిపోయారేమో లేక పరిష్కారం చేయకూడదని ఉద్దేశంతో ఉన్నారో ఏమో తెలియడం లేదు కానీ మీరు ఇచ్చిన గడువు పూర్తయింది మా సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు గుర్తు చేయడం జరిగిందని అన్నారు ధర్నా అనంతరం స్విమ్స్ డైరెక్టర్, మెడికల్ సూపరింటెండెంట్, టీటీడీ అకౌంటెంట్, కార్మికులు చేస్తున్న ధర్నా వద్దకు వచ్చి ఈ సమస్యపై యస్కీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని వాళ్లు రిపోర్టు టిటిడి కి ఇచ్చారని ఈ సమస్య చివరి దశలో ఉంది అతి తొందరలో ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని శానిటేషన్ పదాన్ని తొలగించి కార్మికులకు న్యాయం చేస్తామని సమ్మె కాలం డిమాండ్లన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.వారిచ్చిన హామీతో ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ సమస్య త్వరగా పరిష్కరించకపోతే మరల మరో పోరాటానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందని సిఐటియు నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, రత్న వేలు, జనార్ధన్, కోటయ్య, జయమ్మ, కుమారి, ఎం సుబ్బు యాదవ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి



## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజీపల్లె, గోపాల్ పూర్, మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సీజన్ లో వరిధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్లాలని, తద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి జె.కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, జువ్వాడి మన్మోహన్ రావు, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్, పాకాల పరశురాం,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగిస్తే శిక్షలు తప్పవు

## బాపట్ల పట్టణ సీఐ రాంబాబు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ ఐపిఎస్ ఆదేశాలు మేరకు , బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ ఐపీఎస్ సూచనలు మేరకు గురువారం బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా, బాపట్ల టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాంబాబు , బాపట్ల అంబేద్కర్ సెంటర్ నందు మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. చాలామంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్న సేవిస్తున్న మాకు ॥1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని కోరారు డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాని అందరిచేత పలికించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల టౌన్ పోలీస్ సిబ్బంది మరియు ఈగల్ టీమ్ పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్



- **ఇంచార్జి కలెక్టర్ గా సైతం..**
- **సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం. హరిత..**

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు.కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
24 అక్టోబర్ 2025


# వర్షాలతో అన్నదాతలు నష్ట పోకూడదు-మంత్రి గొట్టిపాటి

- ఎరువులు అందుబాటులో ఉండాలి
- రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి
- వ్యవసాయ అధికారుల సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (అద్దంకి) :** అద్దంకి నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు. గతంలో నియోజకవర్గ పర్యటనల్లో భాగంగా కొందరు అన్నదాతలు తన దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యూరియా, డీపీఏ వంటి ఎరువులు అవసరమైన అందరు రైతులకూ అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా అధిక ధరలకు, బ్లాక్ లో ఎరువులు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రానికి సరిపడినంత యూరియ, డీపీఏను కేంద్రం నుంచి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని అధికారులు అన్ని చర్యలూ చేపట్టారని వివరించారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అన్నదాతలు నష్ట పోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెఫెడ్ ద్వారా ఎరువుల విక్రయాలను పెంచడానికికూడా కృషి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వెల్లడించారు. ఖరీఫ్, రబీ సీజన్ లలో రైతులకు మరింత ఉపయుక్తంగా ఉండేలా., కేంద్రం నుంచి మార్కెఫెడ్ కు వచ్చే ఎరువుల శాతాన్ని ప్రైవేటు దుకాణాదారుల కంటే ఎక్కువ పెంచేలా కేంద్రాన్ని కోరాతామని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులకు వచ్చే పన్నుల ఆదాయాన్ని వాటి పరిధిలోని అవసరాలకు సంబంధిత పాలక వర్గాల ద్వారా వినియోగించేలా త్వరలోనే చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. దీని ద్వారా అన్నదాతలకు చెందిన చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కారమవుతాయని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. సమీక్ష సమావేశం కార్యక్రమంలో అద్దంకి జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తిరుపతిలోని డిఆర్డిఏ మీటింగ్ హాల్లో ప్రకృతి వ్యవసాయం పైన రైతు మాస్టర్ ట్రైనర్స్ కు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయాన్ని మరియు మోడల్స్ ను ఎక్కువ మంది రైతులతో ఎక్కువ గ్రామాలలో విస్తరింప చేయడం కోసం రైతు మాస్టర్ ట్రైనర్స్ ఎంపిక చేసిన వారికి ఆరు నుంచి పదిమంది ఐ సి ఆర్ పి లు ను మ్యాప్ చేసి క్యాడర్ యొక్క సొంత పొలాల్లో మోడల్స్ వేస్తూ మ్యాప్ చేసినటువంటి ఐ సి ఆర్ పి లు కు ట్రైనింగ్ ఇస్తూ వారి పొలాల్లో కూడా మోడల్స్ వేయించి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ట్రైనింగ్ ఐన అందరూ కూడా లీడ్ ఫార్మర్స్ ను ఎంపిక చేసుకొని వారితో కూడా మోడల్స్ వేయించడం వల్ల ఎక్కువ మోడల్స్ రైతులు వెయ్యడం జరుగుతుంది. ఈ మోడల్స్ వల్ల తక్కువ పెట్టుబడితో రైతుకు నిరంతరా ఆదాయం రావడం ప్రకృతి వ్యవసాయ మోడల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని డిపిఎం ఏ. షణ్ముగం వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయానికి కావలసినటువంటి ఆర్థిక సహాయాన్ని సెర్ప్ ద్వారా లోన్ రూపంలో అందిస్తున్నామని తెలియజేశారు. మహిళలు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మునగా సాగు చేసినట్లయితే హార్టికల్చర్ తరఫున సబ్సిడీ అమౌంట్ ఇస్తూ మార్కెటింగ్ కు మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతుకు ఎక్కువ ఆదాయం వస్తుందని వివరించారు. ప్రతి మహిళా కూడా వారి ఇంటి దగ్గర కిచెన్ గార్డెన్స్ వేసుకోవడం వల్ల ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండినటువంటి ఆహార ఉత్పత్తులు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. చిరుధాన్యాలు మరియు చిరుధాన్య ఉత్పత్తులను ప్రాసెస్ చేసి స్నాక్స్ ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేసుకునేటువంటి అగ్రికేటర్స్ కాల్స్ పెట్టుకునే అవకాశం కల్పించడం, ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకునే వారికి కూడా 30% సబ్సిడీ అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఎ.షణ్ముగం, డ్రామా పిడి శోభన్ బాబు , ఆడిషన్ డిపిఎం పట్టాభి రెడ్డి , డీ ఏ రవి చంద్ర ప్రసాద్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరైయ్యారు

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మట్టి దందా


- వెంచర్ లకు మట్టి సరఫరా
- మైనింగ్ అధికారుల తప్పుడు నివేదిక
- కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)అక్టోబర్ 23:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అంటూ తరలిస్తున్న మట్టిని వెంచర్ లకు సరఫరా చేసి దందా నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఐబీ లో మాట్లాడుతూ దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల్లో మట్టిని అమ్ముకుంటున్న తీరుపై సంబంధిత మైనింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా మట్టి తరలింపులో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, మేము ఆ అక్రమాల గురించి మైనింగ్ ఏ డీ ని వివరాలు కోరితే తప్పుడు సమాచారం ఇచ్చారని పలు పత్రాలను చూపించారు. అంతేకాకుండా మైనింగ్ అధికారులు ఇచ్చిన వివరాల కంటే ముందే కొన్ని ట్రాక్టర్లు, టిప్పర్లను పోలీసులు తాత్కాలికంగా సీజ్ చేసిన ఆధారాలు పేపర్లలో వచ్చాయాని వివరించారు. పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం సరఫరా చేయాల్సిన మట్టి, ఇసుక వ్యవహారాల్లో అవినీతి జరుగుతుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే పేదలకు ఇది భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల హాస్టల్ వార్డెన్ ఆత్మహత్య విషయంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య,లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్వా రంగ అభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి అభినందనీయం

**మ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో లోకేశ్ చేపట్టిన చర్చలు, ఒప్పందాలు ఆక్వా రైతులకు కొత్త ఊపిరి నింపాయని ఆయన పేర్కొన్నారు. ఆక్వా ఎగుమతులకు అడ్డంకులు తొలగించడంతో పాటు, ప్రపంచ మార్కెట్లో ఆంధ్రప్రదేశ్ సీ ఫుడ్ బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంలో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఏలూరి అన్నారు.

**ఆక్వా ఎగుమతులకు ప్రోత్సాహం - రైతులకు లాభం**

మంత్రి లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనలో సీ ఫుడ్ ప్రాసెసింగ్, ఎగుమతి సంస్థల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిపినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. దీంతో ఏపీ ఆక్వా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలు సృష్టించబడ్డాయని అన్నారు. రాష్ట్ర ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న ఎగుమతి సమస్యలు, సర్టిఫికేషన్ సమస్యలు పరిష్కరించేందుకు లోకేశ్ చూపిన చొరవ రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని ఏలూరి ప్రశంసించారు. ఆస్ట్రేలియాతో ఆక్వా బంధం కొత్త అవకాశాలకు నాంది ఆస్ట్రేలియా ఆక్వా పరిశ్రమలతో ఏపీ ప్రభుత్వ సహకారం కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య సాంకేతిక మార్పిడి, పరిశోధన సహకారం, పెట్టుబడుల పెంపు" వల్ల రాష్ట్ర ఆక్వా రంగం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని తెలిపారు. మంత్రి లోకేశ్ విజన్, సీఎం చంద్రబాబు నాయకత్వం ఇవి కలిసి పెట్టుబడుల వర్షానికి దారితీస్తున్నాయని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటు కూటమి ప్రభుత్వం ఆక్వా రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఆక్వా రైతు ఉత్పత్తి లాభదాయకం అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మౌలిక సదుపాయాలు, ఎగుమతి మద్దతు, నాణ్యత నియంత్రణ కేంద్రాలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

**ఏపీ ఆక్వా బ్రాండ్‌కి అంతర్జాతీయ గుర్తింపు**

మంత్రి లోకేశ్ కృషితో "ఆంధ్రప్రదేశ్ సీ ఫుడ్ బ్రాండ్" అంతర్జాతీయ వేదికపై గుర్తింపు పొందుతుందని ఏలూరి పేర్కొన్నారు. ఆక్వా రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. లోకేశ్ సమర్థనీయ కృషితో రైతుల ఆదాయం పెరగడంతో పాటు, కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయి" అని ఆయన అభినందించారు.

**మంత్రి లోకేశ్‌కు అభినందనలు**

రాష్ట్ర ఆక్వా రంగానికి నూతన దిశ చూపినందుకు మంత్రి నారా లోకేశ్ గారికి అభినందనలు తెలియజేస్తున్నట్లుఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆక్వా రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించేందుకు కృషి చేస్తున్న లోకేశ్ నిజమైన ప్రజా నాయకుడు" అని ప్రశంసించారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

**సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్ల కుండా చూడాలి**

**ప్రజలు వాగులు వంకలు వద్దకు వెళ్లారాదు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

**నేటి సాక్షి,బాపట్ల జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఎటు వంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువు గట్లను పటిష్టపర్చాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల వద్ద అధికారులు నియమించి, సముద్రంలో వేటకు వెళ్లిన 42 మంది జాలర్లను సురక్షితంగా తిరిగి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని, ఎరువుల నిల్వలను యాప్‌లో అప్డేట్ చేయించాలని, ఇ. పంటల నమోదు పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన గృహాలను త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎటు వంటి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా అధికారులు, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని చూచించారు. సముద్రంలోకి మత్స్యకారులు వేటకు వెళ్ల కుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న గృహాల్లో నివసిస్తున్నవారు సురక్షిత ప్రాంతాలకు తరలాలని, వర్షంలో విద్యుత్ స్థంభాలను తాకరాదు అని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 08643-220226 నంబర్‌లో కాంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో చట్టాల పై అవగాహనా సదస్సు


**ముఖ్య అతిది డీస్పీ శ్రీనివాస్ రెడ్డి-సి ఐ భీమ్ కుమార్.**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రం లో నీ ఓపెన్ హౌస్ కార్యక్రమలో భాగంగా వికారాబాద్ పోలీస్ పోలీస్ స్టేషన్ లో వికారాబాద్ సి ఐ భీమ్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సిద్ధార్థ పాఠశాల విద్యార్థులకి చట్టాలు, పోలీస్ విధుల పై అవగాహనా కలిపించారు. ప్రతి విద్యార్థి పోలీస్ స్టేషన్లో పరిసరాల వివరిస్తూ పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి కూడా ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు. ఈ సందర్భంగా డి ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగివుండాలని,ప్రజా భద్రతను కాపాడటం, చట్టాలను పాటించడం, పౌరుల హక్కులను గౌరవించడం వంటివి సమాజం లో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చట్టబద్ధమైన ఉత్తర్వులను పాటించడం, నేరాలను నివారించడం, ప్రజలకు సహాయం చేయడం పోలీసుల ముఖ్య విధులు పైన విద్యార్థి దశ నుండి తెలుసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు గిరన్న, ప్రవీణ్, మీనాక్షి విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి కొత్తూరు డబల్ రోడ్డు పనులు పూర్తిచేయాలి

**ఎమ్మెల్యే కవ్వంపల్లికి పుల్లెల జగన్ మోహన్ విజ్ఞప్తి**



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో గురువారం నాడు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లల జగన్మోహన్ మండల ముదిరాజుల సంఘం అధ్యక్షుడు బోయిని మల్లయ్య పాకాల పరశురాం గుండ్లపల్లె నుండి కొత్తూరు వరకు డబల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం ఇచ్చారు అనంతరం పుల్లల జగన్ మోహన్ మాట్లాడుతూ డబల్ రోడ్డు పనులు పూర్తి చేయాలి పూర్తి చేయకపోవడం వల్ల బస్సులు రాకపోకలు మండలములోని వివిధ గ్రామాలకు ప్రజలు ప్రజలకు ప్రజలకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్లి రావడానికి ఇబ్బందిగా ఉందని తెలిపారు గన్నేరువరం నుండి పొత్తూరు వరకు మరమ్మతులు చేయాలని తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయాలని గత ఏ సంగీలో కొనుగోలు చేసిన సన్నబడ్లకు బోనస్ అమౌంటు వెంటనే రైతులకు చెల్లించాలనిఎమ్మెల్యేను కోరారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శుక్రవారం
24 అక్టోబర్ 2025

# మార్క్ ఫెడ్ జిల్లా డిఎం ను సస్పెండ్ చేయాలి



- మొక్కజొన్న కొనుగోలు లో నిర్లక్ష్యం తగదు..రమేష్ బాబు సీపీఐ...
- కలెక్టర్ స్పందించి రైతులను ఆదుకోవాలి. లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం..
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు..

**నేటి సాక్షి జూపాడుబంగ్లా అక్టోబర్ 23 :** నందికొట్కూరు నియోజకవర్గంలో 80 శాతం మంది రైతులు మొక్కజొన్న పంటను నమ్ముకుని సాగు చేశారని పేట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చాక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మద్దతు ధర అమలు చేయకుండా దళారుల చేతిలో మోసపోతూ క్వింటా 2500 కి అమ్మాల్సిన రేట్ నుండి 1700 రుపాయలకు బారి వర్షాలతో తడిచి ఏమి తోచక నష్టం తో ఆత్మహత్యలే శరణ్యమంటూ రైతులు లబో ధిబో మంటున్నారని నిర్లక్ష్యం చేస్తున్న మార్క్ఫెడ్ ఎండిని సస్పెండ్ చేసి తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రతి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. గురువారం మండలంలో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులు గోవర్ధన్ తో కలిసి విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజుల నుండి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముందస్తు చర్యగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తూ అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్న స్పందించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని దీనివల్ల తీవ్ర వర్షాభా పరిషత్తుల వల్ల మొక్కజొన్న పంట పూర్తిగా తడిసిపోయి ముద్దయి పంట చేతికి రాక మద్దతు ధర కాకుండా చేతిలో పడి రైతులు మొక్కజొన్న పంటను అమ్ముకుంటున్నారని ఇది చాలా బాధాకరమైన విషయం అని, ఒకపక్క నగలి విత్తనాలు మరోపక్క పెరిగిన ఎరువులు పెట్టుబడి దీనివల్ల బయటపడ్డ రైతుకు అన్యాయం జరుగుతుందన్నారు.. వేల హెక్టార్లో నియోజకవర్గంలో మొక్కజొన్న పంట సాగు చేశారని వారి పట్ల అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కనీస ద్వారా కింటాకి ₹3,000 అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా మేల్కొనకుండా నిర్లక్ష్యం చేస్తే రైతులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని అంత లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాయక్, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# అనాలోచిత నిర్ణయం- రైతులకు శాపం



- పంట నిల్వ ఎలా.!!
- రహదారి సౌకర్యం లేని చోట్ల.. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- గోదాములు చుట్టూ వర్షపు నీరు

**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 23 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలం గత ప్రభుత్వ పాపం... రైతులకు శాపం...! ప్రైవేటు వ్యక్తుల చేతిలో మార్కెట్ యార్డు గోదాములు అక్కరకు రాని బహుళ ప్రయోజన గోడౌన్లు ఆర్ బి కేల పరిధిలో గోదాములంటూ గతంలో హడావుడి అయినకాడికి పంటను అమ్ముకుని నష్టపోతున్న రైతులు గత ప్రభుత్వం చేపట్టింది.గోదాములు ఉన్నప్పటికీ, 500, 600ల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అదనంగా గోడౌన్ లు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పారిశ్రామిక వస్తువులను వర్షం, తేమ, పురుగుల నుండి రక్షించే విధంగా రూపొందించబడతాయి.గోదాముల ఉపయోగాలురైతులు పండించిన పంటలను భద్రంగా నిల్వ చేయడానికి వినియోగించాలి. పరిశ్రమలు ఉత్పత్తి చేసిన సరుకులను మార్కెట్లో పంపిణీ చేయడానికి ముందు నిల్వ చేయడానికి ఉపయోగిస్తాయి. అయితే చాలా వరకు నిర్మాణాలను అసంపూర్తిగానే వదిలేసింది. ప్రకృతి విపత్తుల సమయంలో చేతికొచ్చిన పైరును నిల్వ చేసుకునే వెసులుబాటు అయినకాడికి అమ్ముకోవాల్సిన దీనస్థితిని గతంలో ఎదుర్కొన్నారు... గోదాములు పూర్తిగా శిధిల వ్యవస్థకు చేరుకుంటున్నాయి. ఊరు బయట ఏర్పాటు చేసిన గోదాములకు కొన్నిచోట్ల రహదారి కూడా లేని పరిస్థితి గ్రామంలో అక్కడక్కడ కనిపిస్తుంది. వర్షాలకు గోదాము యార్డు చుట్టూ నీరు చుట్టేసింది. మండలంలోని ఇస్కాల గ్రామంలో రైతులు వర్షానికి మార్కెట్ యార్డ్ గోదాములో మాసులు నిల్వ ఉంచుకోవడానికి చుట్టూ వర్షపు నీరు చేరడంతో ఉపయోగించుకోలేకపోతున్నారు. కొంతమంది రైతులు రోడ్డుపై ఆర వేసుకున్న తార్పాలిన్ పట్టాలతో తప్పు చేస్తున్నారు. ప్రస్తుతం దానిని చక్కదిద్దే గోదాములకు మండలంలో ప్రతి గ్రామంలో అనుమతులు మంజూరు చేసి పూర్తి చేశారు. కూటమి పాలకులు ఉన్నప్పటికీ ఐదేళ్ల అలసత్వం తాలుకా ప్రభావం ఇప్పటికీ అన్నదాతలపై పడుతూనే ఉంది. తాజాగా తుపాన్ హెచ్చరికలతో దాన్యం రైతులు పంటను నిల్వ చేసుకోవడానికి పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. నిల్వ కోసం ప్రైవేటు గోదాములపైనే ఆధారపడిన వారు కొందరైతే ఆ ధర భరించలేని వారు తమ పంటను అయినకాడికి అమ్ముకుని తీవ్రంగా నష్ట పోతున్నారు. అస్తవ్యస్తమయిన గోదాముల వ్యవస్థను గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం నడుంబిగించింది.పంట ఉత్పత్తులు నిల్వ చేసుకోవడానికి నిర్మించిన గోదాములు అన్నదాతలకు అక్కరకు రాకుండాపోయాయి. పూర్తి అయిన గోదాములను అన్నదాతలకు అందుబాటులోకి తేవడంలో గత ప్రభుత్వం పూర్తి చేసినప్పటికీ రైతులు ఉపయోగించకపోవడంతో గోదాముల చుట్టూ ఇప్పుడు పిచ్చిమొక్కలకు ఆవాసాలుగా మారి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. నీరుపయోగకరంగా నిర్మించిన గోదాములు ఇప్పటికే లక్షల రూపాయల ప్రజాధనం నీటిపాలైంది. బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల పేరిట గత వైసీపీ ప్రభుత్వం హడావుడి చేసింది. జిల్లాలోని అన్ని పీఏసీఎస్లకు గోదాములు ఉన్నప్పటికీ, 500, 600ల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అదనంగా గోడౌన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల కాంట్రాక్టర్లకే మేలు జరిగిందని, రైతులకు ఒరిగిందేమీ లేదనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయల వ్యయంతో అనువుకాని చోట నిబంధనలకు విరుద్ధంగా గోదాములు నిర్మించడం వల్ల ఏం ప్రయోజనమని మండలంలోని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మండలంలో అంతటా రహదారులు లేని చోట వాటిని నిర్మించడంపై రైతులు పెదవి విరుస్తున్నారు.

### ఇదీ పరిస్థితి..

గ్రామాలలో దాదాపు అన్నింటికీ గోదాములు ఉన్నాయి. అయినప్పటికీ గత ప్రభుత్వం బహుళ ప్రయోజన సౌకర్యం పేరుతో ప్రతి పీఏసీఎస్ పరిధిలోని గోదాములు నిర్మాణానికి చర్యలు చేపట్టింది.

### రహదారులు లేని చోట్ల ...

పీఏసీఎస్లకు అందుబాటులో ఉండేలా గోదాములు నిర్మించడం వల్ల రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది ఎరువులు, విత్తనాలు తదితర వాటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా వాతావరణ ప్రతికూల పరిస్థితులు, మార్కెటింగ్ అనుకూలంగా లేని సమయంలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేలా గోదాముల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఆ దిశగా పనులు చేపట్టలేదు. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులను తదితర వాటిని రవాణా చేసేందుకు వీలు లేని చోట... రహదారులు లేని ప్రాంతాల్లో వాటి నిర్మాణం చేపడుతున్నారు. ఇలా చేపట్టవద్దని మండలంలో పలు గ్రామాలలో అప్పుడు వ్యతిరేకత వచ్చినప్పటికీ పట్టించుకున్న వారే కరువయ్యారు. ప్రభుత్వం రైతుల కోసం కోట్ల రూపాయల వ్యయంతో గోదాములను నిర్మించినప్పటికీ, కొన్ని ప్రదేశాలలో అవి సమర్థవంతంగా ఉపయోగించబడటం లేదు కావున అధికారులు గోదాములకు రహదారులు ఏర్పాటు చేసి, గోదాముల చుట్టూ నీరు చేరకుండా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి



- గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి

**నేటిసాక్షి : జగదేవ పూర్ అక్టోబర్ 23 :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మండల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,స్థానిక మాజీ సర్పంచ్ కరుణాకర్, వివిధ పార్టీల అధ్యక్షులు నాయకులు బుద్ధ నాగరాజు, యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్, గాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అమర రాము, శ్రీనివాస్ రెడ్డి ,అజిస్,మహేష్, చిరంజీవి, బచ్చలి భాస్కర్, బింగిమల్లేశం,ఆంజనేయులు గౌడ్,మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏ ఈ ఓ ఖలీల్, పిఏసిఎస్ సి ఓ రాములు, సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, మల్లేశం, బాలరాజు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలి



**నేటి సాక్షి (జిన్నారం) :** సంగారెడ్డి జిల్లా ఐడిఏ బొల్లారం నుంచి మియాపూర్ వరకు ఆదనంగా బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థులు స్థానికుల ఆందోళన నిర్వహించారు ఐడిఏ బొల్లారం పారిశ్రామికవాడ నుంచి ఉదయం సమయంలో అదనంగా బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థులతో కలిసి స్థానికుల ఆందోళన నిర్వహించారు.ఉదయం సమయంలో కేవలం మూడు బస్సులు మాత్రమే రావటడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు. విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు.ఆర్టీసీ అధికారులు రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉదయం సమయంలో నడిచే బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు.అకస్మాత్తుగా ధర్నాకు దిగడంతో పోలీసులు సమస్య పరిష్కారం కోసం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మరికల్ మండల తాసిల్దార్ రామ్ కోటి**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మరికల్ మండల తాసిల్దార్ రామ్ కోటి తెలిపారు. గురువారం మరికల్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాలుగు గంటలకు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ ఆకాశాన్ని మరికల్ మండల వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# గోమాత రక్షణ గురించి మాట్లాడితే కేసులు

**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై భాజపా నేత కర్రెడ్ల నరేందర్ రెడ్డి విమర్శలు.**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 23:** రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:-గోమాత రక్షణ గురించి మాట్లాడితేనే కేసులు వేస్తున్న పరిస్థితి తెలంగాణలో నెలకొంది.ఇది ప్రజాస్వామ్యానికి అవమానం.హిందూ భావాలను అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది.గోమాత రక్షణ కోసం మాట్లాడే వారిని భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.గోరక్షకులు దేశ సంస్కృతిని కాపాడేవారు.వారిపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం కళ్లుమూసి కూర్చుంది.మేము గోమాత రక్షణపై ఎప్పటికీ వెనక్కి తగ్గము.గోరక్షకుల భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా భాజపా పోరాటం కొనసాగిస్తుంది,అని తెలిపారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
24 అక్టోబర్ 2025


# పత్తి రైతులకు అవగాహన సదస్సు



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 23 :** పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన పత్తిని తీసుకుని వచ్చి సరైన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం నిడుగుర్తి రైతు వేదిక లో పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు పత్తిని ఎండబెట్టి తేమ 8 నుండి 12 శాతం మధ్యలో ఉన్న పత్తిని తీసుకొని వెళ్ళాలన్నారు. అత్యధికంగా 8 శాతం తేమ ఉంటే రూ.8110 కు అంతకుమించి పెరిగే ఒక్కొక్క శాతానికి 81 రూపాయలు ధర తగ్గుతుందన్నారు. అలాగే ఏఈఓ లాగిన్ లో మొబైల్ నెంబరు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. రైతుబంధు లాగిన్ లో రైతు మొబైల్ నెంబరు ఒకటే డైరెక్ట్ గా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునీ, రైతులకు అమ్మకాలు సులభతరం అయ్యేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగిం చుకోవాలని కలెక్టర్ కోరారు. సదస్సులో వరి కొనుగోలు గురించి కూడా అవగాహన కల్పించారు జరిగింది. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల తహసిల్దార్ చింత రవి, , మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి , ఎంపీడీవో,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

# బీసీ మండల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు

- అధ్యక్షులు గా కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి గా ఎగ్గడి అర్జున్
- మా వాటా మాకు దక్కాలి
- 42శాతం రిజర్వేషన్ తో బీసీలకు రాజ్యాధికారం





**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో బీసీ మండల ఐక్యవేదిక నూతన కమిటీ ఏర్పాటు తెలంగాణ రాష్టంలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లే సమయంలో భారత రాజ్యాంగంలో కొన్ని సమస్యలు సృష్టించి ఇతర కులాలకు చెందిన నాయకులు కోర్టుల స్టే ద్వారా బీసీ కులాలకు చెందిన వారందరికీ తీవ్ర నష్టం కలిగించారు దింతో తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిలుపుదల చేసింది బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్ మన వాటా మనకు ఇవ్వమంటే బీసీ కులాలకు చెందిన మనందరిని రాజకీయంగా ముందుకు వెళ్లకుండా అగ్ర కులాలు నాయకులు మనల్ని అణిచివేసె ధోరణిలో ఉన్నారు మన ఆత్మ గౌరవం కొరకు మన వాటా మన హక్కులను ఆత్మ గౌరవం సాధించుట కొరకు జాతీయ బీసీ నాయకులు అర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్టంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలంటే అది ఉద్యమాలతో సాధ్యం మా వాటా మాకు దక్కాలి అది మా హక్కు అని తెలంగాణ ఉద్యమం చేసినట్లుగానే బీసీ 42శాతం రిజర్వేషన్ సాధించే దిశగా అడుగులు వెయ్యాలని మండలంలో 25 గ్రామ పంచాయతీ లలో సబ్బండా జాతి బీసీ కులాలకు చెందిన సుమారు 100 మంది తో కుల సంఘాల నాయకులు ఒక్కటై గురువారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మంగపేట మండల బీసీ ఐక్యవేదిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బీసీ మండల ఐక్యవేదిక మండల అధ్యక్షులు గా కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి అర్జున్ ఎన్నుకున్నారు మరి కొద్ది రోజులలో మండల పూర్తి కమిటీతో పాటుగ్రామ గ్రామాన కమిటీ లు ఏర్పాటు చేసి విది విధానాలు ప్రకటించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బీసీ కులాల నాయకులు గాదె శ్రీనివాస చారి తాళ్లూరి మధుకర్ ఎంబటి నవీన్ లోడే కృష్ణ చిలకమర్రి రాజేందర్ పోకల శ్రీకాంత్ బొల్లికొండ సాంబయ్య లిక్కి రమేష్ ఉజ్వల చారి నూతులకంటి రాజు మునిగేలా నరేష్ నూతి వెంకటేశ్వర్లు బండపెల్లి నర్సయ్య గుండు సరోజన రాచకొండ గణేష్ వీరవేణి రమేష్ ఉజ్వల చారి కళల రాంబాబు తోట తిరుపతి సాంబులు అన్నారపు శివయ్య కర్రి శ్రీనివాస్ నక్క యాకయ్య చిప్ప నరేష్ కట్టుకోజు ప్రశాంత్ పాల్గొన్నారు.

# సదర్ పండుగ.. యాదవుల దున్నపోతుల ఆట చూడు?



- తంగడపల్లిలో ఘనంగా సదర్ పండుగ వేడుకలు
- కావలి మనిత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ వేడుకలు

**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల అక్టోబర్ 23:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా.నిర్వహించారు.కావాలి మణీత్, యాదవ్ గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు,నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా దున్నపోతుల ఆటలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సదర్ పండుగ చూడు... దున్నపోతుల ఆట చూడు... అంటూ చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోంగుపల్లి శ్రీ పాల్ మాట్లాడుతూ:-సదర్ పండుగ మన యాదవ సమాజ ఆత్మ గౌరవానికి ప్రతీక.ఈ పండుగలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో పాల్గొని ఆనందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుష సత్తయ్య గౌడ్, షాబాద్ రాములు కావలి కృష్ణయ్య, కావలి మణీత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ సాయికుమార్, రమేష్ గౌడ్, రవితేజ, కావలి కృష్ణ, షాబాద్ అనిల్, షాబాద్ కిట్టు, గొంగుపల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, యు-వతతో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

# మంత్రి అడ్లూరికి గాదరి కిషోర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



**నేటి సాక్షి, ధర్మారం (అక్టోబర్ 23) :** తుంగతుర్తి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కాంగ్రెస్ శ్రేణులు ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గాదరి కిషోర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంత్రి అడ్లూరికి గాదరి కిషోర్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు ఆయనకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం మాజీ చైర్మన్ చొప్పదండి మల్లేశం, పార్టీ నాయకులు కొక్కుల రామనారాయణ, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల కుమార్, మీనుగు స్వామి, మీనుగు రమేష్, నెరువట్ల మల్లేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పట్టదా..!



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 23 :** జగదేవపూర్ మండల కార్యాలయంలో ఈజీఎస్ అధికారులకు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. సిబ్బంది ఏప్పుడూ వస్తారో ఎప్పుడూ పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం పదకొండు గంటలు అవుతున్న కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఆపరేటర్ నుండి ఏపిఓ వరకు ఒక అధికారి కానీ సిబ్బంది కానీ హాజరు కాలేదు. కార్యాలయంలో ఏపిఓతో పాటు టిఏ లు, సిసి, కంప్యూటర్ ఆపరేటర్ పనిచేస్తున్నారు. ప్రస్తుతం మొక్కలు నాటే పనులు కూడా జరగడం లేదు. పశువుల పాకలు, తదితర పనులు సాగుతున్నాయి. కాగా సిబ్బంది మాత్రం సమయపాలన లేకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గన్నేరవరం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ




**నేటి సాక్షి గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్ :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గురువారం గన్నేరవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సమన్లు, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య తదితర సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి పట్టు సాధించి వాటిని విధుల్లో వినియోగించాలని సూచించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్, పెండింగ్ కేసులపై సమీక్షించి వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టడంతో పాటు స్టేషన్ పరిధి గ్రామాలను సెక్టార్లుగా విభజించి అధికారులను కేటాయించాలన్నారు. కొత్త కానిస్టేబుళ్లు అన్ని విధులను సీనియర్ల ద్వారా అభ్యసించాలని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెంచాలని ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో ఎస్సై నరేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాధరి కిశోర్ కి చావు డబ్బు కొట్టి నిరసన

మాదిగ సంఘ నాయకులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన గాధరి కిషోర్ దిష్టిబొమ్మను డప్పులతో ఉరేగించి, దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు మాట్లాడుతూ పదేళ్లు అధికారులంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం సంక నాకుంటు దోపిడీకి పాల్పడిన నీకు మా లక్ష్మణ్ కుమార్ ని విమర్శలు చేసి అర్హత లేదు, హరీష్ రావు బూట్లు నాకుతూ ప్రెస్ మీట్ లు పెట్టడం మానుకో లేదంటే దేహ శుద్ధి చేస్తామని హెచ్చరిస్తున్నాం, బెసేరుతుగా లక్ష్మణ్ కుమార్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చెవులమద్ది హనుమాండ్లు, చిర్రా గంగాధర్, చిర్ర దిలీప్, ములకల శ్రీనివాస్,చెవులమద్ది రమేష్ తడగొండ విజయ్, మారంపల్లి అర్జున్, తూర్పాటి అంజి, చెమలమద్ది విక్రం, తాండ్ర రాజయ్య, చెవులమద్ది వినోద్, మద్దూర్ నవీన్, బాలే తిరుపతి, బెక్కం గంగారం, సుద్దాల శేఖర్, లింగంపల్లి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శుక్రవారం
24 అక్టోబర్ 2025

# నేడు ధన్వాడకు పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి రాక

**పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉంగరాల వెంకట్ రెడ్డి**



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండల ఉచిత 100% చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి హాజరవుతున్నట్లు నారాయణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కొండాపురం గ్రామంలో కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అదేవిధంగా పి ఎస్ సి ఎస్ లాల్కోట చౌరస్తా వద్ద వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం ను ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మత్స్యకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

# రాజన్న ను దర్శించుకున్న ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల యొక్క స్థలం పరిశీలన



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల గొల్లపల్లి యొక్క స్థల పరిశీలన కొరకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గురువారం రోజున సాంఘిక మరియు మైనారిటీ పాఠశాలల సిఈ ఎండి షఫీమియా స్థల పరిశీలన చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఈఈ అశోక్ కుమార్ డిఈ సత్యనారాయణ ఏఈ శ్రీకాంత్ స్థానిక నాయకులు గురజాల బుచ్చిరెడ్డి భీమ మహిపాల్ నేరెళ్ల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం - క్షేత్ర దినోత్సవం

- రైతు స్థాయిలో విత్తనోత్పత్తిని ప్రోత్సహించాలన సదుద్దేశంతో



**నేటి సాక్షి గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్ ) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు, పరిశోధనా కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాన్ని గ్రామగ్రామాన నాణ్యమైన విత్తనం Quality Seed in Every Village-QSEV అనే కార్యక్రమ్తం ద్వారా సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అనగా 23- 10- 2025 న కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన గంటి లక్ష్మయ్య గారి యొక్క QSEV - వరి క్షేత్రం లో క్షేత్ర దినోత్సవం సందర్భంగా, JGL-24423 రకంలో విత్తనోత్పత్తి గాను వారు తీసుకున్న జాగ్రత్తలను తోటి రైతుల కు వివరించారు. పిమ్మట వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రాంప్రసాద్ గారు మాట్లాడుతూ రైతు స్థాయిలో లో విత్తనోత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వరిలో పురుగుల మరియు తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. తరువాత మానకొండూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ శ్రీధర్ గారు మాట్లాడుతూ రైతులు ఈ విత్తనోత్పత్తి క్షేత్రాల్లో బెరుకుల తీసివేసి, ఈ విత్తనాన్ని రైతులు మళ్ళీ వాడుకోవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు జి. ఉషారాణి మరియు ఇ. ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కిరణ్మయి గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ సాయికుమార్ మరియు ప్రశాంత్ గారు మరియు గ్రామానికి చెందిన ఇతర రైతులు పాల్గొని వారు స్వయంగా ఉత్పత్తి చేసిన ఇదే విత్తనాన్ని రానున్న పంట కాలానికి వినియోగిస్తామని వారి సుముఖతను తెలియజేసారు.

# 400 వందల మంది విద్యార్థులకు బూట్లు పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు, షూ లను, రిటైర్డ్ జిహెచ్ఎం వేముల సుందరయ్య శర్మగారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వీర బసంత్ గారు పంపిణీ చేశారు, 400 మంది విద్యార్థులకు షూలు అందజేసిన దాతలకు జిహెచ్ నాగరత్నం గారు, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు అభినందించారు, అదేవిధంగా విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదవాలని, పాఠశాలకు మంచి ర్యాంకులు తీసుకురావాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వీరన్న, బిజెపి పార్టీ నాయకులు, రాజేష్ యాదవ్, పి, రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తిరుపతయ్య, , హనీమి రెడ్డి, నారాయణ, శేఖర్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, యువక మండలి అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి..!





- టీం వర్క్ చేయాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్..
- వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ ) :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బోర్డర్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 23 :** ఖరీఫ్ సీజన్ సందర్భంగా వరి ధాన్యాన్ని ఇతర రాష్ట్రాల నుండి నారాయణపేట జిల్లాలోకి రాకుండా 06బోర్డర్ చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ఉండే పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నారాయణపేట జిల్లా పరిధిలో 6 బార్డర్ చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని 1) జలాల్పూర్ చెక్ పోస్ట్, 2) కాన్కుర్తి చెక్ పోస్ట్, 3) కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్, 4) చేగుంట చెక్పోస్ట్ 5) ఉజ్జల్లి చెక్పోస్ట్, 6) సమస్తాపూర్ చెక్ పోస్టు దగ్గర ఉండే పోలీస్ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే పిడిఎస్ రైస్ జిల్లా నుండి ఇతర రాష్ట్రాలకు తరలించకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు పోరుగు రాష్ట్రం నుంచి వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు బార్డర్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసి వరి ధాన్యంతో ఉన్న వాహనాలు జిల్లాలోకి రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించి వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# పత్తి క్వింటాళ్ ధర రూ.12,000 చేయాలి - సీపీఎం డిమాండ్

- రైతులను ఆదుకోవాలని, వెంటనే సీసీఐ కొనుగోలు ప్రారంభించాలంటూ విజ్ఞప్తి




**నేటి సాక్షి, బెజ్జంకి :** పత్తి పంటకు క్వింటాలుకు రూ.12,000 ధర కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బెజ్జంకి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశంలో తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక వర్షాలు, వరదల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, ఎకరానికి 15 క్వింటాళ్లు రావాల్సిన చోట 6-7 క్వింటాళ్లకే దిగుబడి పరిమితమైందన్నారు. కూలీల ఖర్చులు, ఎరువుల కొరత రైతులను కష్టాల్లోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు కనీస మద్దతు ధర కూడా పొందలేకపోతున్నారని విమర్శించారు. ప్రైవేట్ మిల్లులు రైతులను దోపిడీ చేస్తూ క్వింటాలకు కేవలం రూ.4000 మాత్రమే ఇస్తున్నాయని, ఇది రైతు ఆర్థికంగా దెబ్బతింటున్న పరిస్థితి అని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించి, కనీసం రూ.12,000 మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు బొమ్మిడి సాయికృష్ణ, సంగ ఎల్లయ్య, బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాల బెజ్జంకిలో హ్యాండ్‌వాష్‌పై అవగాహన



- విద్యార్థుల్లో పరిశుభ్రత ప్రాముఖ్యతపై ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది సూచనలు

**నేటి సాక్షి, బెజ్జంకి :** మండల పరిధిలోని ఎంపీపీఎస్ బెజ్జంకి పాఠశాలలో హ్యాండ్‌వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సబ్బుతో చేతులు కడగడం ఎంత ముఖ్యమో, ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడగకపోతే వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు విద్యార్థులకు వివరించారు. అలాగే ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చేతులు శుభ్రం చేసుకునే సరైన విధానం విద్యార్థులకు ప్రదర్శనగా చూపించారు. ఆహారం తినేటప్పుడు అయోడైజ్డ్ ఉప్పు ఉపయోగించాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నా రోజు శంకరాచారి, సిహెచ్. మంజుల, ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు బి. భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తంగడపల్లిలో ఘనంగా సదర్ పండుగ వేడుకలు





- కావలి మనిత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్
- సదర్ పండుగ చూడు దున్నపోతుల ఆట చూడు

**నేటి సాక్షి రిపోర్టర్ చేవెళ్ల న్యూస్ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. కావాలి మణీత్, యాదవ్ గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ సందర్భంగా దున్నపోతుల ఆటలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. సదర్ పండుగ చూడు... దున్నపోతుల ఆట చూడు... అంటూ చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోంగుపల్లి శ్రీ పాల్ మాట్లాడుతూ:-సదర్ పండుగ మన యాదవ సమాజ ఆత్మ గౌరవానికి ప్రతీక. ఈ పండుగలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో పాల్గొని ఆనందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుష సత్తయ్య గౌడ్, షాబాద్ రాములు కావలి కృష్ణయ్య, కావలి మణీత్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ సాయికుమార్, రమేష్ గౌడ్, రవితేజ, కావలి కృష్ణ, షాబాద్ అనిల్, షాబాద్ కిట్టు, గొంగుపల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి పండిస్తున్న వ్యక్తుల అరెస్టు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని హాజీ పుర ప్రాంతంలోని ఎస్.కె చాంద్ కు సంబంధించిన ఖాళీస్థలంలో డ్రమ్ముల్లో 9 గంజాయి మొక్కలు పెంచుతున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన బోలా శంకర్, కైలాష్ కుమార్, సాని సన్నీలను పక్క సమాచారంతో బుధవారం సాయంత్రం అదుపులోకి తీసుకొని, వారి నుండి 90 వేల విలువగల 9 గంజాయి మొక్కలు, రెండు మొబైల్ ఫోన్లను ఇద్దరు వీఆర్ఏలు, అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి సమక్షంలో స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించారమని ఎస్సై చిరంజీవి తెలిపారు. యూపీ కి చెందిన వీరు గత రెండు సంవత్సరాలుగా కోరుట్లలోని ఓ బర్ల ఫామ్ లో లేబర్ గ పని చేస్తున్నారు. ఎవరైనా గంజాయి పండించిన, అమ్మిన లేదా కొన్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు తెలిపారు.

# మరికల్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. పట్టణంలోని ప్రతిభ యొక్క విధివిధానాల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు. గ్రామాలలో ప్రమాదాలు జరిగినప్పుడు 100 కాళ్ళకు ఫోన్ చేయాలని ఆయన వివరించారు. పలు కేసులు , విధివిధానాలపై వివరించారు.

# నేడు రైతులకు కపాస్ కిసాన్ అవగాహన సదస్సు

**మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహిమాన్...**



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 23 :** రైతు సోదరులకు 24న ఉదయం 9 గంటలకు మరికల్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద సిసిఐకి పత్తి అమ్మడానికి కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మరికల్ మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ రహ్మాన్ తెలిపారు. కావున ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొని అవగాహన పొందాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదం -ఒకరు మృతి

**పెగడపల్లి మండలం నందగిరి రైతు వేదిక సమీపంలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు..**



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల మండలం సోమనపల్లి కి చెందిన చెట్ల వంశీ మరియు ఉప్పర రంజిత్ పెళ్లి పత్రికలు పంచడానికి ఐతుపల్లి వచ్చి తిరిగి వెళ్లే ప్రయత్నం లో నందగిరి రైతు వేదిక వద్ద గుర్తు తెలియని వాహనం దికొట్టడంతో చెట్ల వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు, ఉప్పర రంజిత్ కి తీవ్ర గాయాలపాలయ్యడు వెంటనే సమాచారం అందుకున్న ఎస్ ఐ కిరణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు

# కష్టపడి కాదు...ఇష్టపడి చదవాలి..

**పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ లో సమస్యల పట్ల నాయకులు స్పందించాలి**

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 23:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... టిఎస్ఎస్ఓ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యవస్థాపకులు లక్ష్మీ నివాస్ ఆదేశాల మేరకు.. ఉదయం ఫోన్ చేసి చెప్పిన వెంటనే స్పందించి హైస్కూల్లో ఉన్న సమస్యల పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా.. మధ్యన భోజన పథకంలో ఎవరు భోజనం చేయడం లేదని తెలియడంతో.. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడగా.. అబ్బాయిలు కొంతమంది భోజనం చేసినప్పటికీ.. అమ్మాయిలు మాత్రం ఇంటి నుండి భోజనం తెచ్చుకోవడం పట్ల ఉన్న సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది అబ్బాయిలు మాత్రం పేపర్ ప్లేట్స్ తెచ్చుకొని తింటునట్టుగా తెలియజేశారు అమ్మాయిలు ఏకంగా ఇంటి భోజనం తెచ్చుకొని తింటున్నట్టుగా చెప్పడంతో.. వెంటనే అక్కడ ఉన్న సమస్యల పైన.. ప్రధానోపాధ్యాయులైనటువంటి వెంకటయ్య గౌడ్ నీ అడగడంతో.. విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వినకుండా.. అబ్బాయిలు పేపర్ ప్లేట్స్ తెచ్చుకోవడం జరుగుతుంది అమ్మాయిలు ఏకంగా ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవడం జరుగుతుంది అని స్పష్టం చేయడం జరిగింది... ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చక్కగా భోజనం చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది చిక్కిరి శ్రీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ.. పదవ తరగతి పిల్లలకు ఒక ఛాలెంజ్గా తీసుకోవాలని.. తెలియజేస్తూ.. ఐదు మంది అమ్మాయిలను ఐదు మంది అబ్బాయిలను స్టేజ్ పైకి పిలిపించి.. ఒక్కొక్కరు ఒక ఐదు మంది తో.. పేపర్ ప్లేట్స్ కాకుండా.. ప్లేటు మరియు గ్లాస్ తెచ్చుకొని స్కూల్లోనే భోజనం చేసే విధంగా కమిటీని వేయడం జరిగింది.. విద్యార్థులు వెంటనే స్పందించి.. రేపటి నుండే తక్షణమే ప్లేట్స్ గ్లాస్ లు ఇంటి నుంచి తెచ్చుకొని స్కూల్లోనే భోజనం చేస్తామని తెలియజేయడం జరిగింది.. అలాగే కమిటీ ఎవరైతే పది మంది ఉన్నారో.. వంటలను ఏ విధంగా వండుతున్నారు అనే బాధ్యత కూడా మీరే తీసుకోవాలని.. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని చూడకుండా.. మన స్కూల్ మనమే బాగుపరచుకోవాలని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు స్కూల్లో వంట చేస్తున్నటువంటి వాళ్లని సైతం భోజనం కరెక్ట్ గా మీరు చేసినట్లయితే పిల్లలు బయటనుంచి తెచ్చుకునే అవకాశం ఉండదు అని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ఇలాంటి సమస్యలు మళ్లీ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థకి మళ్లీ ఇలాంటి కంప్లైంట్ వస్తే మాత్రం ఏకంగా.. రాష్ట్ర స్థాయి నుంచి టిఎస్ఎస్ఓ వ్యవస్థాపకులు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల దృష్టికి మరియు నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని హెచ్చరించడం జరిగింది